

# వాళ్ళు వస్తున్నారు!

అయ్యగారి
శ్రీరామచంద్రమూర్తి

ఒకరి తప్పొప్పులు నిర్ణయించే అధికారం వేరొకరికి ఎంతమటుకు ఉంది? తప్పు అయినాసరే, చేసినవాడు మనిషి అన్న జ్ఞానం ఎల్లవేళలా ఉండదు. చివరికి మిగిలేవి ఇవేమీ కావు—కేవలం మమతలు మాత్రమే.

---

'ఛీ! ఛీ! పాడువాన' అని విసుక్కుంటూ ఈ చేతిలోని తుపాకీ ఆ చేతిలోకి మార్చుకుని, వరండాలో నెమ్మదిగా పచార్లు ప్రారంభించాడు రామినాయుడు.

అది భద్రాచలం ప్రాంతంలో ఒక మారుమూల గ్రామం. పేరు సిరుతలగుంట. ఆ ఊరికీ, నాగరికతకూ ఇంకా కొన్ని దశాబ్దాల దూరం ఉంది. జనాభా అంతా కోయవాళ్ళు. ఆ ఊరిలో ఉన్న అరవై గడపల్లోనూ రామినాయుడిది ఒక్కటే పెంకుటిల్లు. ఊరికి ఒక వైపు నిద్రపోతూ ప్రవహించే గోదావరీ, మిగతా అన్నివైపులా పదిపదిహేను మైళ్ళవరకూ దట్టమైన అడవి. అసలు నాయుడిది ఆ ఊరుకాదు. అతని స్వగ్రామం రాజమండ్రి దగ్గర ఒక చిన్న పల్లెటూరు. అడవుల్లో కలప వేలంలో కొని, సైజుల్లో నరికించి మారుబేరాలకి వ్యాపారం చేస్తుంటాడు. కలప నరికే రోజుల్లో తాను ఉండడానికి వసతిగా ఉంటుందని కట్టించాడు సిరుతలగుంటలో ఆ పెంకుటిల్లు. ఏడాదికి ఏ మూడు మాసాలో తప్ప మిగతా రోజుల్లో ఆ ఇంటికి తాళమే.

లచ్చింనాయుడు రామినాయుడికి తోబుట్టువే అయినా వాళ్ళిద్దరి మధ్యా మంచినీరు చల్లితే భగభగ మండుతుంది. తమ్ముడు చిన్నప్పటినుంచీ రికామీగా తిరిగేవాడు. నాలుగేళ్ళ క్రితం తల్లితో తగవులాడి దేశాలు పట్టిపోయాడు. వాడిమీది బెంగతో తీసుకుని తీసుకుని కన్ను మూసింది ఆవిడ. ఆ తరువాత లచ్చింనాయుడి కోసం నలువైపులా ఎదార్నెల్లు వెతికించాడు రామినాయుడు. చివరకు చచ్చాడనుకుని, ఉన్న కొంచెం కాస్తా తెగనమ్మి ఈ కలప వ్యాపారంలోకి దిగాడు. లక్ష్మి కలిసి వచ్చింది. రెండు చేతులా ఆర్జించాడు. చిరుతలగుంట అడవులు ప్రతి ఏడూ తనే పాడేవాడు. ఆ చుట్టుప్రక్కల పల్లెల్లోని కోయవాళ్ళకు కలప నరికే కాలంలో పని కల్పించినవాడు కావడం వల్ల వాళ్ళందరికీ రామినాయుడంటే వల్లమాలిన అభిమానం.

పోయిన ఏడు కలప నరకడానికి వచ్చినప్పుడు కోయదొర చెప్పాడు: "ఈ ప్రాంతాల్లో మా చెడ్డ బందిపోటు ఒకడు జేరాడు దొరా. కుసింత మెలకువతోటుండు" అని.

"మనకేం భయంరా? బందిపోటుగానీ, వాడి బాబుగానీ మన పని మనం చేసుకుపోతున్నప్పుడు మనజోలికి వచ్చాడంటే చచ్చాడన్నమాటే. ఏం ఫరవాలేదు" అన్నాడు రామినాయుడు.

"అణ్ణి అంత తేలిగ్గా తీసిపారెయ్యకు దొరా. మొన్న భద్రాసెలం ఎళ్ళే లాంచీ ఒకటి సొంతం కొల్లగొట్టడవే గాకుండా అన్యాయంగా వుంజీడు తలకాయలు నరికేశాడు" అని నచ్చజెప్పాడు కోయదొర.

ఆ ఏడే పోలీసులు తనింటికి సోదాకొచ్చి భద్రాచలం ప్రాంతాల్లోని బందిపోటు మరెవరో కాదనీ తన తమ్ముడు లచ్చింనాయుడేనని చెప్పారు. ఆ తరువాత మళ్ళీ లచ్చింనాయుడిని గురించిన వార్తలేవీ రామినాయుడికి చేరలేదు. క్రమంగా మళ్ళీ తమ్ముడి విషయం పూర్తిగా మరిచిపోయాడు.

కలప అంతా నరికి లాట్లు కట్టడం పూర్తి అయింది. వాటిని నదిలోకి దొర్లించితే మరో వారం రోజుల్లో రాజమండ్రీ చేరుతాయి. అవతల బేరగాళ్ళ దగ్గర బయానాలు పుచ్చుకుని వచ్చాడు. ఇక్కడ పనికూడా త్వరగానే ముగిసింది. కాని, మొన్న దక్షిణ దిక్కున కట్టిన లాట్లు రెండు రాత్రికి రాత్రి అదృశ్యమయ్యాయి. ఏ కోయ గుంపో ఎత్తుకుపోయి ఉంటుందని అనుకున్నాడు రామినాయుడు.

ఈరోజు మధ్యాహ్నం సరిగ్గా రెండుగంటల వేళ ఎక్కణ్ణుంచి వచ్చాడో హఠాత్తుగా ప్రత్యక్ష మయ్యాడు లచ్చింనాయుడు. మనిషి చాలా చిక్కిపోయాడు. వస్తూ రాగానే "అన్నాయ్, ఈమధ్యన బాగానే సంపాదించావంటగా— అర్జంటుగా నాకో వెయ్యి రూపాయలు కావాలి" అన్నాడు.

తమ్ముడి వేషభాషలు చూడగానే రామినాయుడిలో ఎన్నడో ఆరిపోయిన నిప్పు మళ్ళీ రాజుకుంది. "ఎవడ్రా నీ అన్న? నా తమ్ముడేనాడో చచ్చిపోయాడు. తెలిసో తెలియకో ఇప్పుడు నాగడప తొక్కావ్. ఇంక ఎప్పుడూ నాకు నీ మొహం చూపించకు. పో అవతలికి." రామినాయుడి ఉద్రేకం కట్టలు తెంపుకుంటున్నది.

"పేనాలతో బతికుండి ఎదురుపడ్డ తమ్ముడెలా సచ్చిపోయాడనుకుంటావ్? నువ్వెలా అనుకున్నా సరే. నాకో వెయ్యి రూపాయలు కావాలి. మళ్ళీ నీగడప తొక్కితే ఒట్టు!" అన్నాడు లచ్చింనాయుడు.

"వెయ్యి రూపాయలు కాదు. ఒక్క దమ్మిడీ ఇవ్వను. బందిపోట్లు చేస్తున్నావటగా—పోలీసులు చెప్పార్లే." క్రోధంతో కొంచెం వెటకారం తొణికిసలాడింది రామినాయుడి కంఠంలో. అతని కుడిచెయ్యి ప్రక్కనే బల్లమీదున్న తుపాకీ అందుకోడానికి ప్రయత్నించింది.

"అయితే నన్ను పోలీసోళ్ళకి పట్టిస్తావన్నమాట.... నాకీ క్షయరోగమే రాకపోతే నీకు సమాధానం చెప్పేవాణ్ణి.... దమ్మిడీ కూడా ఇవ్వవేం? హాఁ.... చూదాం" అని విసురుగా అడవిలోకి దూసుకుపోయాడు లచ్చింనాయుడు.

తుపానులా వచ్చి, అంతకన్నా వేగంగా వెళ్ళిపోయిన తమ్ముడి ధాటికి విస్తుపోయాడు రామినాయుడు. పడకకుర్చీలో కూలబడ్డాడు. అలా ఎంతసేపు కూర్చున్నాడో అతనికే తెలీదు. "దొరా!" అన్న కోయదొర పిలుపుతో ఈలోకంలోకి వచ్చాడు రామినాయుడు.

"ఏరా?" అన్నాడు నీరసంగా.

"ఆ లచ్చిగాడు దొరా, అదే ఆ బందిపోటు, మన గూడెం చుట్టుపక్కలే తిరుగుతున్నాడంట దొరా. ఏసి దండుకోవోళ్ళు ఒకలిద్దరు అణ్ణే సూశారంట" అన్నాడు కోయదొర.

"ఆఁ ... వాడి విషయం మనకెందుకుగాని, లాట్లు అన్నీ సిద్ధంగా ఉన్నట్లేనా? రేపు రేవులోకి దింపాలి." తన తమ్ముడి ప్రస్తావన గిట్టక మాట మార్చాడు రామినాయుడు.

# శుద్ధమధ్యాక్కరాలు

**ఆరుద్ర**

ఆటవిక దశలోన మనిషి
అల్పవిషయాలకే కినిసి
సూటిగా శత్రువులడాసి
పోటాడు ఒక ్రవేటువేసి
నేటి నరుడో? సంగనాచి
నిజమైన ద్వేషాన్ని దాచి
చాటుగా పగవాణ్ణి చంపు;
చల్లగా దుంపనే తెంపు;

* * *

తిరుపతికి చనుచుంటి ననుచు
తిరిపెమెత్తుచు ధనము గొనుచు
తెరచాటు సరదాలగుత్తి
తేరగా పొందుటొక వృత్తి
ఎరిగెరిగి ఈ మాయ తెరచి
ఇస్తారు దేవుడికి వెరచి
పరమాత్మపై వలయుప్రీతి
పాపమే ఈ దైవభీతి

* * *

ఇస్కూళ్ళలో టెక్స్టుబుక్సు
ఇక నవ్వలేనట్టి జోక్సు
వాస్కోడిగామాల రూటు
వ్యావహారిక భాష చోటు
బస్కీల దండీల వంటి
వ్యాకరణమే ఎలుగుబంటి
హస్కాలజీ కొంత మెరుగు
ఆనందమైననూ కలుగు.

* * *

అడంబరపు జూదగాడు
ఆలినే పణమొడ్డినాడు
పేడివాడిని తెచ్చినారు
భీష్మణ్ణి పడగొట్టినారు
జాడించి కల్లరుల కరణి
చావచంపిరి శస్త్రగురుని
గోడాడి రంత పాండవులు
గొప్పగా పొగిడేరు కవులు.

గ్రహణాలు ముందుగా చెప్ప
గణితశాస్త్రానిదే గొప్ప
చహరాలు పసికట్టి మేధ
సలిపింది నక్షత్రవేధ
గ్రహచార ఫలితాల విద్య
కలలోని సిరులవలె మిథ్య
మహనీయులే నమ్మవచ్చు
మాయజ్యోతిష్యాలు లొచ్చు!

* * *

విశ్వసమరము కోరుకొనును
విప్లవం వర్ధిల్లననును
శాశ్వతముగా పదవి గొనును
శ్రామిక నియంతృత్వ మనును
విశ్వసించనివాళ్ళ చంపి
విరచించు రక్తంపు రొంపి
ప్రశ్వాపచ మావో-సి-టుంగు
ప్రాణాంతకపు వెదురుబొంగు.

* * *

పరసీమ హిస్టరీలన్ని
పాఠ్యగ్రంథాలలో దున్ని
ఎరువుగాథల ఎరువువేసి
ఏరసేద్యపు పంటనాసి
తరతరాలుగ మరుగుపడెను
దట్టమౌ చీకట్లు విడెను
చరితగలదీ తెలుగుగడ్డ
చదువుకొనదే తెలుగుబిడ్డ.

* * *

అపకారి నెపమెంచకుండా
అతగాణ్ణి కదలనీకుండా
ఉపకార మొనరించుటాము
ఉపచరించుటె మనదు నోము
ఉపకారి అమెరికావాడు
ఊరికే పోసీకు నేడు
విపులమీ భరత-మాగాణి
వి త్తనీ అమెరికావాణి. *

"అంతా తయారుగా ఉంది దొరా. ఇయ్యాళ ఒక్క రేతిరి గడిస్తే రేపు అన్నీ రేవులోకి దింపె య్యొచ్చు" అన్నాడు కోయదొర ధీమాగా.

"సరే. మొన్న దక్షిణ దిక్కు లాట్లు పోయిన సంగతి తెలుసుగా నీకు. ఇవాళ మన గూడెపువాళ్లనందర్నీ అన్ని లాట్లదగ్గరా జాగ్రత్తగా కాపలా ఉండమని చెప్పు. ఏ వెధవైనా మళ్లీ లాట్ల జోలికి వస్తే నరికి పారెయ్యండి. తెలిసిందా? ముఖ్యంగా రేవు దగ్గర్లో కట్టిన లాట్లు జాగ్రత."

"అలాగే దొరా. ఇయ్యాళ మళ్లీ ఎవుడన్నా కలపజోలికి ఒచ్చాడంటే పేనాలో ఒగుల్తా... దొరా?" అని వెళ్లబోతున్న కోయదొర్ని మళ్లీ వెనక్కు పిల్చి "ఇవాళ రాత్రి నేను కూడా గస్తీకి వస్తాను. నా తుపాకీ పేలిన చప్పుడు ఎక్కడ వినిపించితే మనవాళ్ల నందర్నీ అక్కడకు వచ్చెయ్యమని చెప్పు, వెళ్లు" అన్నాడు రామినాయుడు.

సరిగ్గా కనుచీకటి పడేవేళకు అనుకోకుండా వర్షం ప్రారంభమైంది. తుపాకీలో తూటాలు నింపి భుజానికి తగిలించుకుని టార్చిలైటు చేత్తో పట్టుకుని వరండాలోకి వచ్చి వర్షం తగ్గే సూచనలకోసం ఆకాశంవైపు చూశాడు రామినాయుడు. మబ్బులు అంతకంతకు క్రమ్ముకుంటున్నాయేగాని విడిపడేటట్లు లేవు. వర్షంకూడా కొద్దిగా జోరు హెచ్చింది. దానికి తోడు ఉధృతంగా గాలి ప్రారంభమైంది.

మరో రెండు గంటలు గడిచేసరికి వర్షమూ, గాలీ ఒకదానితో ఒకటి పోటీ పడినట్లు విజృంభించాయి. కటికచీకటి. అడవి అంతా ఆ గాలి వానకు అల్లకల్లోలమైపోతున్నది. 'ఇంక ఆలస్యం చేస్తే, అదను కనిపెట్టి ఆ లచ్చిగాడు మరో రెండు లాట్లు మాయం చేయవచ్చు. వెధవ చివరికి ఎలా తయారయ్యాడు? ఇవాళ వాడి అంతు కనుక్కోవాలి' అనుకున్నాడు రామినాయుడు. ఇంటికి తాళంవేసి వర్షపుజల్లు కళ్లకు తగలకుండా మోచెయ్యి అడ్డం పెట్టుకుని అడవిలోకి జొరబడ్డాడు రామినాయుడు. రెండు అడుగులు వేసేసరికి పూర్తిగా తడిసిపోయాడు. ఎక్కడో చెట్లు విరిగిపడ్డ చప్పుడైంది. దూరంగా మెరుపు మెరిసింది. తన చుట్టూ గాలీ, వానా ప్రళయతాండవం చేస్తున్నా అతని మనసు వీటిపై లేదు. తనకు ఇంత వ్యధ కలిగిస్తున్న తమ్ముడిమీద కసి తీర్చుకోవాలి. ఇంత కాలంగా రగులుతున్న పగ చల్లారాలి. ఇదే పగ అతన్ని ముందుకు నడిపిస్తున్నది. అడవి మధ్యలోకి వచ్చాడు.

వర్షపుజోరు ఇంకా ఎక్కువే అయింది. విరిగిపడ్డ చెట్లకొమ్మలు కాళ్లకు అడ్డంపడి ముందుకు తూలిపడ్డాడు రామినాయుడు. చేతిలోని టార్చిలైటు దూరంగా ఎగిరి పడింది. దగ్గర్లో మెరుపు మెరిసింది. ఆ క్షణికపు వెలుతుర్లో ప్రక్కనున్న పెద్ద మర్రిచెట్టు కింద ఎవరో నుంచున్నట్లు లీలగా కనిపించింది అతనికి. భుజాన ఉన్న తుపాకీ చేతికి తీసుకుని రెండు అంగల్లో మర్రిచెట్టు కిందకు జేరాడు. తన వెనకనే ఏదో అలికిడి అయింది.

"ఎవర్రా అక్కడ?" అంటూ చివాల్న వెనక్కు తిరిగి తుపాకీ ఎత్తాడు రామినాయుడు. వర్షపు హోరుతప్ప మానవ కంఠం ఏదీ సమాధానమివ్వలేదు. చెట్టు కింద వర్షం నిలకడగా కురుస్తున్నది. నీళ్లు కారుతున్న పంచెతోనే కళ్లు తుడుచుకుని, ఆ చీకటిలోకి చూడడానికి ప్రయత్నించాడు రామినాయుడు.

తన వెనక మళ్లీ ఏదో అలికిడి అయింది. మనిషి నడచిన శబ్దమే — సందేహంలేదు. తన మీద దెబ్బతియ్యడానికి ఎవరో కాచుకుని ఉన్నారు. లచ్చిగాడు! రామినాయుడి రక్తం ఒక్కసారిగా పెల్లుబికింది. అలికిడి వచ్చినవైపు చీకట్లోకి తుపాకీ పేల్చాడు.

"ఎవరక్కడ?" అన్న అతని గర్జన తుపాకీ పేలిన శబ్దంలో కలిసిపోయింది. గట్టిగా ఉరిమింది ఆకాశం ఒక్కసారిగా. పెద్ద మెరుపు మెరిసింది. ఫటేలుమని ఎక్కడో దగ్గర్లోనే పిడుగు పడింది. సరిగా అతని తలపైన ఉన్న పెద్ద మర్రికొమ్మ ఫెళ ఫెళమని విరిగి కింద పడింది.

"అబ్బ!" అని అరిచాయి ఒక్కసారే రెండు కంఠాలు. రామినాయుడి కాళ్లూ, చేతులూ అతని స్వాధీనంలో లేవు. పదిమంది కూడా మోయలేనంత పెద్ద మర్రికొమ్మ అతని ఛాతీ మీదుగా పడింది. చేతులూ కాళ్లూ కూడా ఆ కొమ్మల కింద అణిగిపోయాయి. ముఖం అసహ్యంగా గీరుకుపోయి రక్తాలు కారుతున్నది. ఎముకలు విరిగిపోయిన శరీరం అంతా వెయ్యి బరిసెలతో పొడుస్తున్నట్లు పోటు పెడుతున్నది.

"అమ్మా!" అన్న మూలుగు వినిపించి కష్టంమీద తల కొద్దిగా అటువైపు తిప్పాడు రామినాయుడు. తనకు రెండడుగుల దూరంలో ఏదో ఆకారం కదలుతున్నది.

"ఎవరదీ?" అన్నాడు రామినాయుడు. శరీరంలోని బాధకు గొంతు ఎండిపోయి మాట రావడం కష్టమైంది.

"అన్నాయ్!" అని మూలిగాడు అవతలి వ్యక్తి గాలిలో చేతులు ఊపుతూ.

లచ్చినాయుడు! ... తన తమ్ముడు! వాడి మూలుగు వినగానే రామినాయుడి పగ ఒక్కసారిగా చల్లారిపోయింది. తన తమ్ముడు ... వాడికి చిన్నప్పుడు ఏ చిన్న దెబ్బతగిలినా అన్నా అని ఏడుస్తూ తన దగ్గరకు పరుగెత్తుకు వస్తే, ఆ దెబ్బ తనకే తగిలినట్లు బాధపడేవాడు. వాడికి పెట్టకుండా తను నోటికి కతికేవాడు కాదు. ఆ అనురాగం అణగారిపోయింది. కాలంతోపాటు పగ పెరిగింది. కాని, ఎంత చెడ్డా వాడు తన తమ్ముడు. 'తన తమ్ముడు' ... రామినాయుడి కళ్లలో అప్రయత్నంగా నీళ్లు తిరిగాయి. కాని, ఇప్పుడు తను తన తమ్ముణ్ణి చంపడానికైనా, మన్నించి హృదయానికి హత్తుకోడానికైనా అవకాశంలేని పరిస్థితిలో ఉన్నాడు.

"అన్నాయ్... పలకవేం? నీ కలప కాజేద్దామనే గాని, నిన్ను చంపాలని రాలేదు అన్నాయ్. భగవంతుడు నాకు తగిన శాస్తిచేశాడు. ....నడుం బాగా సలుపుతోంది" అన్నాడు లచ్చినాయుడు బాధగా. పైనుంచి పడ్డ మర్రికొమ్మ అతని నడుంమీదుగా అడ్డదిడ్డంగా పడింది.

"లచ్చీ.... దెబ్బ మోపుగా తగిలిందా?"

"లేదులే అన్నాయ్... నడుంమీద పడింది కొమ్మ."

"భయం లేదులే లచ్చీ. ఇందాకటి నా తుపాకీ శబ్దం విని మావాళ్ళు ఈపాటికి బయలుదేరే ఉంటారు." వర్షపుధారలతో ముఖం తడుస్తూ ఉన్నా శరీరంలోని బాధకు రామినాయుడి గొంతు ఎండిపోయింది. నోరు తెరిచి ఆ వర్షం నీరు రెండు గుటకలు మింగుదామని ప్రయత్నం చేస్తున్నాడు. ఎంతసేపు నోరు తెరిచినా పుడిసెడు నీళ్ళు నోట్లో జేరడం లేదు. నాలికతో పెదాలు తడుముకున్నాడు. నుదుటిమీది గాయాన్నుంచి పారుతున్న రక్తం కళ్ళల్లోకి వస్తున్నది. బాధగా కళ్ళు మూసుకున్నాడు.

"దప్పిగా ఉందిరా లచ్చీ" అన్నాడు నెమ్మదిగా.

"నా భుజాన సొరకాయ బుర్రలో ఇప్పసారా ఉంది. ఒక గుక్కెడు తాగు అన్నాయ్" అంటూ అతికష్టంమీద భుజాన ఉన్న సొరకాయబుర్ర చేతిలోకి తీసుకున్నాడు లచ్చినాయుడు. వీలైనంత దూరంగా చెయ్యిచాపి సొరకాయబుర్ర అందిస్తూ "ఇదిగో! అందుకో అన్నాయ్"అన్నాడు.

తన నిస్సహాయతకు విచారంతోపాటు సన్నగా నవ్వుకూడా వచ్చింది రామినాయుడికి. "అందుకోలేనురా లచ్చీ, చేతులు కొమ్మక్రింద చిక్కడి

(తరువాయి ౬౮ వ పేజీలో)



పూర్ణకలశాలు

చిత్రం—ఆర్. వెంకటేశ్వర్లు (అమ్మనబ్రోలు)

# ఉత్తరాలు

( 2 వ పేజీ తరువాయి)

అభిప్రాయము.

—పి. ఎస్. కృష్ణమూర్తి
(విజయవాడ—3)

## ఒక్కటే లోపం

మా అందరి నమస్కారములు. ప్రతి వారం ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక చదివే లక్షలాది పాఠకులలో మేము కొందరం.

ఈ మధ్య ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక బాగా అభివృద్ధి అయింది. ఇంటిల్లిపాదికి ఉపయోగపడే శీర్షికలన్నీ ఉన్నాయి. కాని ఒక్కటే లోపం— హాస్యానికి సంబంధించినవి ఏమీ లేకపోవటం. కార్టూన్లు, చిన్న చిన్న ప్రహసనములు ఏమీ లేకపోవటం లోపంగా కనిపిస్తూ ఉంది మాకు. కాబట్టి మీరు మా కోరికను త్వరలో తీరుస్తారని ఆశిస్తున్నాము. ఇది కేవలం మా కోరిక కాదు. చాలా మంది పాఠకుల కోరిక కూడా ఇదే అని అనుకుంటున్నాము.

—శ్రీనివాసరావు, కె. రామచంద్రరావు, సావిత్రి, సరోజ, ఆర్. ఎస్. వాసు, వెంకటలక్ష్మి, రామారావు, కె. వసంత, ఇంద్రమ్మ
(వర్కూరు)

• • •

కొత్త శీర్షికలు ప్రవేశపెట్టుటలో ముందంజవేసి ఆంధ్ర ప్రజల హృదయాలను చూరగొన్న ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో మరొక కొత్త శీర్షికకు సూచన చేస్తున్నాము. ప్రతి నవల సీరియల్‌గా మొదలుపెట్టబోయే మొదటి వారం పత్రిక ముఖచిత్రం, ఆ నవలకు సంబంధించిన చిత్రం వేయించి రంగులతో ప్రచురిస్తే ఆకర్షణీయంగా ఉంటుంది. అంతేగాక ఆ నవలను కత్తిరించి పుస్తకంగా కుట్టుకునేవారు ఆ చిత్రం అట్టపై వేసుకుంటే అందంగానూ ఉంటుంది. నా కోరిక మన్నించగలరని ఆశిస్తున్నాను.

—సి. ఎస్. ఆర్. లక్ష్మీప్రసాద్
(విజయపురి నార్త్)

• • •

గమనిస్తున్నాను! ఈ మధ్య చాలా మంది కథానాయకీ నాయకులు తిరుమలకు వచ్చి వెళ్తున్నారు. ఈసారి అలా ఎవరైనా ఏడు కొండలవాని దగ్గరికి వస్తే అలాగే మా యూనివర్సిటీ హాస్టల్సుకుకూడా వచ్చి వెళ్లేటట్లు చూడండి.

—బి. వేణుగోపాల్
(తిరుపతి)

## ఆకర్షణ

మీరు ప్రచురించిన కథల నన్నింటిని ఐదారు సంవత్సరాలుగా క్రమంతప్పక చదువుతున్నాను నేను.

ఇన్ని సంవత్సరాలుగా లేని ఏదో ఆకర్షణ 'మనం మిగిలేం' ద్వారా మీకు నాచే యీ లేఖ వ్రాయిస్తూంది.

సాహిత్యానికి సన్నిహితవుగాను, ఆస్తికతకు మారుపేరుగాను కథావిధానంలో మాత్ర పోకడలతో మెలిగిన మీ యీ నవలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. అందుకు కారకులైన రచయిత శ్రీ లింగరాజుగారికి నమస్కార శతములు. నేను పైన పేర్కొన్నట్లు గత నాలుగైదేళ్లలో 'మా నేటి సాహిత్యం'లోనే ఇంత చక్కని నవలను నేను చదవనేలేదు. ఈ నవల చిన్నదేకావచ్చు కాని పాఠకుల మనసులలో చిరకాలం నిలిచిపోతుందంటే అతిశయోక్తి కాదేమో?

మొదటలో కథ అర్థంకాక చాలా మంది దానిని చదవనేలేదు కొన్ని వారాలు. రాను రాను అందరినీ ఆకర్షించి తన వైపునకు త్రిప్పగలిగింది యీ నవల.

ఈ నవలకు ప్రథమ బహుమతి యిచ్చినందుకు అందరూ హర్షించగలరు.

కాని కథా విధానమునుబట్టి ద్వితీయ తృతీయ బహుమతులు పొందిన 'మూసిన తలుపులు', 'జీవనకలశం' బాగాలేవని చెప్పడానికి విచారిస్తున్నాను. వాటిలో సహజత్వం లోపించి పాఠకులకు విసుగుమకూడా కలుగజేస్తున్నాయి.

—చావర్తి ఊర్మిళాదేవి
(రాజమండ్రి)

• • •

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక పాఠకులలో నేనూ ఒకణ్ణి. శోభకృతు సంవత్సరములో బహుమతులు పొందిన మూడు నవలలో రెండింటికి మీరు ప్రతి వారము 'సశేషము' అని అంటున్నా, నా అభిప్రాయము వ్రాయాలనిపించింది.

మనం మిగిలేం: ఏవలను ఫదే ఫదే చదువ

# 'వాళ్లు వస్తున్నారు!'

( 7 వ పేజీ తరువాయి)

పోయాయి" అన్నాడు రామినాయుడు. అతడి కంఠం జీరగా పలికింది.

"అన్నాయ్... నేనుకూడా కదిలే పరిస్థితిలో లేను. నేను చెయ్యి చాపుతాను. నువ్వు నెమ్మదిగా మెడ ఇటు తిప్పి నోరు తెరు. ఆ తరువాత మన అదృష్టం!" అన్నాడు లచ్చింనాయుడు. చీకటిని మనసులోనే తిట్టుకున్నాడు. ఒక్క అంగుళం అటునించి ఇటు తలతిప్పడానికి పది నిమిషాలు పట్టింది రామినాయుడికి. నుదుటినుంచి ప్రవహిస్తున్న రక్తానికి కళ్ళు పూర్తిగా మూసుకుపోయాయి.

లచ్చింనాయుడు చెయ్యిచాపి, "నోరు తెరిచావా, అన్నాయ్?" అన్నాడు.

"ఊఁ!" అన్నాడు బాధగా రామినాయుడు.

లచ్చింనాయుడు పోసిన ఇప్పసారా ధార సరిగా రామినాయుడి నోట్లోనే పడింది. ఆత్రంగా పది గుటకలు మింగాడు. సారా గొంతు దిగగానే కాస్త ఉపశమనం కలిగింది రామినాయుడికి.

"లచ్చీ, నిన్ను మట్టుబెట్టాలని బయల్దేరాను. నీ చేతిలో నా ప్రాణాలు నిలబెట్టావ్" అన్నాడు రామినాయుడు. అతని మనసు పరిపరి విధాల పరుగిడుతున్నది. 'వ్యాపారంలో సగం వాటా తమ్ముడికి పంచి ఇచ్చెయ్యాలి. నేను అమ్మేసిన కొండలో మరి వాడి వాటా లేదూ?' అనుకున్నాడు.

"ఏమిటోలే అన్నాయ్. తాడుతెగిన గాలిపటంలా దేశమంతా చెడ తిరిగాను. లోకంలో అంతా దుర్మార్గమేకాని మంచికి చోటు లేదనిపించింది. నేనూ దుర్మార్గాలే చేశాను. నువ్వు కూడా అందరి గొప్పోళ్ళలాటివాడివే అనుకున్నాను. నన్ను మన్నిస్తావా అన్నాయ్?" అన్నాడు ప్రార్థనాపూర్వకంగా లచ్చింనాయుడు.

"అవేంమాటల్రా.... నీరోజులు మంచివికాక ఏవో పాడు పనులు చేశావే అనుకో. నేను ఇంకా బతికే ఉన్నాగా, ఇక నీకు ఏలోటూ లేదు. మావాళ్ళు వచ్చి మనిద్దర్నీ ఊళ్లోకి జేరుస్తారు. మందూ మాకూ తింటే ఒక్కవారం తిరిగేసరికి మనం ఏం చేస్తుంటామో తెలుసా....? ఊళ్లో వారందరికీ మనం ఇద్దరం కలిసి మాంచీ విందు జరిపిస్తూ ఉంటాం."

వాన ఒక్కసారిగా తగ్గిపోయింది. దూరంగా ఎవరో వస్తున్న శబ్దం అయింది. తగ్గుస్థాయిలో ఏవో కంఠ స్వరాలు కూడా వినిపిస్తున్నాయి. రామినాయుడికి ప్రాణం లేచివచ్చినట్లయింది. 'హమ్మయ్య... వాళ్ళు వస్తున్నారు' అనుకున్నాడు.

"లచ్చీ... చప్పుడౌతోంది. మావాళ్ళొస్తున్నట్టుంది. చూడు... నాకళ్ళు తెరవడానికి వీలు కావడంలేదు" అన్నాడు రామినాయుడు ఉత్సాహంగా.

కొద్దిగా మెడ పైకెత్తి శబ్దం వచ్చినవైపు చీకట్లోకి చూశాడు లచ్చింనాయుడు. దూరంగా ఎక్కడో మెరిసిన మెరపు వెలుతుర్లో ఆ వస్తున్నదెవరో చూశాడు. మెడ నేలమీదకు వాల్చి ఆకాశంవైపు దృష్టి సారించి, "అవును అన్నాయ్, వాళ్లే. ఇటే వస్తున్నారు. ఇంకెంతోసేపు పట్టదు" అని కళ్ళు మూసుకున్నాడు.

రామినాయుడు ఏదో అంటున్నా ఆ మాటలు లచ్చింనాయుడికి వినిపించడం లేదు. తమవైపు వస్తున్నదెవరో తనకు తెలుసు. ఆ వస్తున్నది.... సివంగుల మంద.

★